క్లుప్తంగా

భూఆక్రమణలు అడ్డుకోండి సారూ..



తహసీల్దార్ జ్వాల నరసింహారావుకు వినతి పత్రం సమర్పిస్తున్న చిలంకూరు గ్రామ రైతులు

మర్రిపూడి: మండలంలోని చిలంకూరు గ్రామంలో బీడు, కుంట, మేత, వాగు, దారి తదితర ప్రభుత్వ పోరంబోకు భూమి సుమారు 295 ఎకరాలు ఉంది. ఈ భూమి గ్రామానికి చెందిన కొందరు రైతుల ఆధీనంలో ఉందని, ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలని కోరుతూ మండలంలోని చిలంకూరు గ్రామస్తులు మంగళవారం స్థానిక తహసీల్దార్ జ్వాల నరసింహారావుకు వినతి పత్రం సమర్పించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో గ్రామానికి చెందిన క్రిష్టపాటి సుబ్బారెడ్డి, మాకినేని శ్రీనివాసరావు, మాకినేని రాఘవయ్య, రావిపాటి లక్ష్మీనారాయణ ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు జరిగేలా చూడాలి



ఆశావర్కర్ల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సందీప్‌కుమార్

హనుమంతునిపాడు: ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు జరిగేలా చూడాలని డాక్టర్ సందీప్ కుమార్ ఆశావర్కర్లకు, ఏఎన్ఎంలకు, ఎంఎల్‌హెచ్‌పీలకు సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో బుధవారం ఆశావర్కర్ల డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 హెల్త్ క్లీనిక్‌ల పరిధిలో పనిచేస్తున్న ఆశాలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు ప్రతి రోజు గర్భిణులు, బాలింతల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీభార్గవి, సీహెచ్ఓ కేవీ చెన్నయ్య, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఐదు మద్యం బాటిళ్లు స్వాధీనం

టంగుటూరు: అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోనికి తీసుకొని 5 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగమల్లీశ్వరరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం టంగుటూరు లోని ఫ్లై ఓవర్ రోడ్డులోని సర్వీస్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేయగా వెస్ట్ పోతుల చెంచయ్య కాలనీ వాసి షేక్ చిన్న మౌలాలి వద్ద 5 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



కనిగిరి: రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయాధికారులు

కనిగిరిరూరల్: రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకుడు ఈవీ రమణ అన్నారు. మండలంలోని చాకిరాల, ఎన్ గొల్లపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈవీ రమణ, వ్యవసాయాధికారి పి.జోత్స్నాదేవి మాట్లాడుతూ కంది, వరి, మినుము పంటల్లో తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీఏఓ సత్యప్రసాద్, గ్రామ సహాయకులు నవ్యభారతి, నజ్మా తదితరులు పాల్గొన్నారు.

100 మంది దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు, గొడుగులు పంపిణీ చేస్తున్న నేతలు

కనిగిరిరూరల్: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దద్దాల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో 100 మంది దివ్యాంగులకు దుప్పట్లు, గొడుగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కనిగిరి జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రావు, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు దూళిపాళ్ల మల్లికార్జునరావు, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్,దేవరాజ్, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతగుంట్ల కిషోర్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, అందుల సంఘం అధ్యక్షుడు పాలడుగు నాగేశ్వరరావు, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య, వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి వేముల మైనర్ బాబు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్.. బేజార్!

- ఆధార్ అప్‌డేట్ కోసం కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు
- పలు చోట్ల బర్త్ సర్టిఫికెట్ రాకపోవడంతో ఇబ్బందులు
- అప్‌డేట్ చేయించుకోకుంటే ప్రభుత్వ సేవలు.. వసతులు.. పథకాలు బంద్



లింగసముద్రం ఎస్టీ కాలనీలో ఆధార్ కార్డుల గురించి మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ తిరుమణి శ్రీపూజ (ఫైల్)

లింగసముద్రం:

ఆధార్ అనేది ప్రతి భారత పౌరునికి తప్పనిసరి అయింది. ఎలాంటి సేవలు అందాలన్నా ఆధార్ నంబర్ లింక్ చేయాల్సిందే. అయితే ఆధార్ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ పదేళ్లకోసారి గుర్తింపు కార్డు, అడ్రెస్ ప్రూఫ్ సమర్పించి అప్‌డేట్ కావాల్సి ఉంటుంది. ఐదేళ్ల క్రితం తీసుకున్నవారూ నవీకరణ చేసుకోవాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నా చాలామంది పట్టించుకోవడంలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు పొందేందుకు ఆధార్ కార్డు తప్పనిసరి అయిన విషయం తెలిసిందే. అలాగే ఆధార్‌లో పొరపాట్లు ఉంటే ఉద్యోగులు, వ్యాపారులకు ఇబ్బందులు తప్పవు. ప్రస్తుతం విద్యార్థులకు ఆధార్ నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. దీంతో అత్యవసరంగా ఆధార్‌లో సవరణ చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ విద్యార్థులందరికీ అపార్ నమోదు తప్పనిసరి చేయడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ప్రక్రియ చేపడుతున్నారు.

పనిచేయని ఆధార్ సెంటర్లు

ఆధార్‌కు సంబంధించిన సేవలను ప్రజలకు అందించేందుకు అన్ని మండల కేంద్రాల్లో ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేశారు. లింగసముద్రం మండలంలో లింగసముద్రం-1, ముత్యాలపాడు, చినపవని గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే ఆధార్ కేంద్రాల్లో సర్వర్ సమస్యతో పాటు సక్రమంగా పనిచేయక పోవడంతో సేవలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. పక్క మండలాల్లో ఉన్న ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పోస్టాఫీసులో కూడా..

ఆధార్ సంబంధిత సేవలను పోస్టాఫీసులో కూడా పొందవచ్చని ఇండియా పోస్ట్ తన వెబ్‌సైట్‌లో తెలిపింది. ఆధార్ వివరాలను పదేళ్లకోసారి అప్‌డేట్ చేసుకోవాలని.. యూఐడీఏఐ గతంలో ప్రకటించింది. అప్పటి నుంచి పలుమార్లు గడువును పొడిగిస్తూ ఈ ఏడాది డిసెంబర్ 14వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది. అంతేకాకుండా ఆధార్‌లో చిన్న మార్పులు చేసుకోవాల్సిన వారు కూడా చేసుకోవచ్చని తెలిపింది. కార్డుదారు పేరు, చిరునామా వంటి అంశాల్లో మార్పులు చేర్పులు చేసుకోవచ్చు.

జనన ధ్రువీకరణ పత్రాలకు ఇక్కట్లు

కందుకూరు నియోజకవర్గంలోని అయిదు మండలాల్లోని వివిధ గామాల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నివాసం ఉంటున్న కొంతమంది పిల్లలకు ఆధార్ కార్డులు లేకపోవడంతో 10 సంవత్సరాల్లోపు పిల్లలు స్కూలుకు వెళ్లలేక ఇళ్ల వద్దనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వారం క్రితం లింగసముద్రం పంచాయతీలోని ఎస్టీ కాలనీని కందుకూరు సబ్‌కలెక్టర్ తిరుమణి శ్రీపూజ పరిశీలించి ఆధార్ కార్డులు గురించి ఆరాతీశారు. కాలనీలో చాలామంది పిల్లలకు ఆధార కార్డులు లేకపోవడంతో పిల్లలు స్కూలుకు వెళ్ళడం లేదని, ఆధార్ సెంటర్లకి వెళితే జనన ధ్రువీకరణ పత్రం తీసుకు రమ్మంటున్నారని తెలిపారు. దానికోసం తహసీల్దార్ కార్యాలయానికి వెళితే అక్కడ ఎవరూ పట్టించుకోవడం లేదని సబ్‌కలెక్టర్‌కు వివరించారు. దీంతో అక్కడే ఉన్న తహసీల్దార్, ఎంపీడీఓలను పిలిచి జనన ధ్రువీకరణ పత్రాలు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని, త్వరితగతిన అందేలా చూడాలని ఆదేశించారు.

సమయం పొడిగించాలి



ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నాయి. డిసెంబర్ 14 తేదీ వరకు అవకాశం ఉందంటున్నారు. పుట్టిన తేదీలో తప్పులుంటే సర్టిఫికెట్ తీసుకోవాలంటే కనీసం 15 రోజులు పడుతోంది. సర్టిఫికెట్ తీసుకొచ్చి ఆధార్ కేంద్రాలకు వెళ్తే సర్వర్ పని చేయక పోవడంతో ఆలస్యం అవుతోంది. ఆపై అప్‌డేట్ చేస్తే వారం రోజులు అయిన తరువాత ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు అవుతున్నాయి. ఆధార్ అప్‌డేట్ సమయం పొడిగిస్తే ఇబ్బందులు తప్పుతాయి.

– కామేపల్లి నరేష్, లింగసముద్రం

జనన ధ్రువీకరణ పత్రాలు త్వరగా అందేలా చూడాలి



ఆధార్‌లో తప్పులు సవరించుకోవడానికి అవసరమైన జనన ధ్రువీకరణ పత్రాల కోసం అగచాట్లు పడుతున్నారు. గతంలో మంజూరు చేసిన జనన ధ్రువీకరణ పత్రాలు ఉన్నా అందులో తప్పులు కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగినా ఆలస్యం అవుతోంది. సమయానికి జనన ధ్రువీకరణ పత్రాలు రాకపోవడంతో విద్యార్థుల ఆధార్‌లో మార్పు చేర్పులకు ఎక్కువ సమయం పడుతోంది.

– దుబ్బుగొట్టు మల్లికార్జున సర్పంచ్, ఎర్రారెడ్డిపాలెం

అవకాశం సద్వినియోగం చేసుకోండి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు పొందేందుకు ఆధార్ కార్డు తప్పనిసరి. ఆధార్ చేయించుకుని పదేళ్ళు పూర్తి అయిన వారు అప్‌డేట్ చేయించుకోవాలి. సాంకేతిక తప్పిదాలుంటే సరిచేసుకోవాలి. ఇలా చేయక పోతే అర్హులు సైతం సంక్షేమ ఫలాలు పొందలేరు. ఆధార్ అప్డేట్ చేసుకునేందుకు లింగసముద్రం-1, ముత్యాలపాడు, చినపవని గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

–కట్టా శ్రీనివాసులు ఎంపీడీఓ, లింగసముద్రం మండలం

పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని తొలగించాలి



రైతులకు పంటల సాగుపై సూచనలిస్తున్న ఏఓ సంపత్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు



కెల్లంపల్లి గ్రామంలో రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ బాలాజీ నాయక్

మర్రిపూడి: ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా పంటచేలల్లో వర్షపు నీరు నిలదుతోందని ఆ నీటిని తొలగించాలని సబ్ డివిజన్ వ్యవసాయశాఖ ఏడీఏ బాలాజీ నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని కెల్లంపల్లి, జీ అగ్రహారం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కంది పంటను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ మండలంలో కంది పంట ప్రస్తుతం పూత, పిందె దశలో ఉందన్నారు. ఈ పైరులో వర్షపు నీరు తొలగించి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లేదా మ్యాంకోజెబ్ 2.5 గ్రాములను ఒక లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేయాలన్నారు. అలాగే పంటకు మారుకా మచ్చ పురుగు ఆశించిందని, నివారణకు వేపగింజల కషాయం ఉపయోగించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి సీహెచ్ వెంకటేష్, ఉద్యానవన విస్తరణాధికారి ధనలక్ష్మి, వెంకటరామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వైరల్ తెగులుపై అప్రమత్తంగా ఉండాలి...

పీసీపల్లి: వర్షాకాలంలో మిర్చి పంటలో వైరల్ తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న వరిమడుగు, పీసీపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.

తెగుళ్లపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

సీఎస్‌పురం(పామూరు): పంటలను ఆశించే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి బి.సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని బాలుపల్లి, దర్శి తిమ్మక్కపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సాగుచేసిన వరి, కంది, రాగి, జొన్న, మినుము పంటలను పరిశీలించారు. మినుములో తెల్లదోమను గుర్తించి నివారణకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈఓ పావలి శ్రీనివాసులు, రైతుసేవా కేంద్ర సిబ్బంది పి.రవి, జి.రామశారద, షేక్.ఫర్విన్‌బేగం, వీఏహెచ్ కే.నవీన్‌కుమార్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేసుకోవాలి

కొండపి: రైతుల పండిస్తున్న అన్ని పంటలు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం వద్ద ఈ-పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. వెన్నూరు, కట్టుబడిపాలెం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ రైతు పంట సాగు ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని, దీంతోపాటు రైతు ఆధార్, బ్యాంక్ వివరాలతో కామన్ సర్వీస్ సెంటర్లో ఆన్‌లైన్‌లో బీమా ప్రీమియం తప్పకుండా చెల్లించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సింగరాయకొండ ఏడీఏ ఈ.నిర్మలాకుమారి, కొండపి వ్యవసాయ అధికారి డి. విజయ్ కుమార్, సర్పంచ్ గొరైపాటి సంధ్యారాణి, ఏపీఎంఐపీ ఎంఐఏఓ సుజాత, గ్రామ వ్యవసాయ సహాయకులు కొండలరావు, జయలక్ష్మి, వెంకటనారాయణ, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు



మిర్చి పంట పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రతిభను వైకల్యం అడ్డుకోలేదు



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంఈఓ రంగయ్య



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గఫార్



జరుగుమల్లిలో విభిన్న ప్రతిభావంతులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కొండపి మాట్లాడుతున్న కోఆర్డినేటర్ రమేష్



సింగరాయకొండలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసరావు



పామూరులో పిల్లలకు దుప్పట్లు, పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ఎంఈఓ, హెచ్ఎం



సీఎస్‌పురంలో పౌష్టికాహారం, బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓలు



హనుమంతునిపాడులో దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓలు

కొండపి: ప్రతిభను వైకల్యం అడ్డుకోలేదని జిల్లా సమగ్ర శిక్ష ఐఈ కోఆర్డినేటర్ రమేష్ అన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా కొండపిలోని స్థానిక భవిత కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు కే.సురేఖ, రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగ దినోత్సవం లో ఏఎంఓ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించి వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి అభినయ రెస్టారెంట్ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు లేళ్ల శ్రీను, పళ్ల, బాదంపాలను కాయేషా అందించారు. కార్యక్రమంలో సీడీపీవో మాధవీలత, ఫిజియోథెరపిస్ట్ రాజేశ్వరి, ప్రత్యేక ఉపాధ్యాయులు హనుమంతరావు, జ్యోతి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పట్ల ప్రేమ చూపాలని ఎంఈఓ-2 హరిబాబు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులకు నోట్ పుస్తకాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాము, ఐఈఆర్టీలు కె సుజాత, ఈ శ్రీలక్ష్మి, సీఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ విభిన్న ప్రతిభావంతుల హక్కులను కాపాడటంతో పాటు వారి శ్రేయస్సుకు కృషి చేయాలని ఎంఈఓ-1 కె శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రం లోని ఆర్ఎస్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం లోని విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో మంగళవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి అన్నదానం చేశారు. ఫిజియోథెరపీ డాక్టర్ కె శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లి (సింగరాయకొండ): మండలంలోని భవిత సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బీ నాగేంద్రవదన్, ఎంఈఓ-2 డోలా శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిపూడి: దివ్యాంగుల విద్యార్థులు మనోధైర్యం కలిగి ఉండాలని ఎంఈఓ ఎంవీవీ రంగయ్య అన్నారు. వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత సెంటర్లో మంగళవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు రెబ్బా వెంకటేశ్వర్లు, పద్మజా, అంగన్‌వాడీ కార్యకర్త సుదేష్ణా, ఎంపీపీఎస్, ఎమ్మార్సీ సిబ్బంది ఉన్నారు.

పామూరు: ప్రత్యేక అవసరాలున్న పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సాధారణ పిల్లలతో సమానంగా చూస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని ఎంఈఓ గరికపాటి కరుణకుమారి అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం మంగళవారం స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో ఐఈఆర్టీ రాజారెడ్డి, ఎస్ఎస్.సుకవిత అధ్యక్షతన నిర్వహించారు. కనిగిరికి చెందిన దాత డాక్టర్ సుగుణమ్మ సమకూర్చిన దుప్పట్లను, వాసవీక్లబ్స్ వారు సమకూర్చిన పలకలు, బుక్స్, పౌష్టికాహారాన్ని ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అందజేశారు. పామూరుకు చెందిన పబ్బతి నారాయణ భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎస్ హెచ్ఎం రామస్వామి, పాఠశాల హెచ్ఎం వరలక్ష్మి, షహనాజ్, గూడూరి స్వప్న, పిల్లల తల్లిదండ్రులు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): ఉపాధ్యాయులు ప్రత్యేక అవసరాలున్న పిల్లల పట్ల ప్రత్యేక ప్రేమాభిమానాలు చూపించాలని ఎంపీడీఓ మంచికంటి రంగసుబ్బరాయుడు, ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని మంగళవారం స్థానిక భవిత భవన్‌లో నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు, పౌష్టికాహారాన్ని ఎంపీడీఓ, ఎంఈవో చేతులమీదుగా పిల్లలకు పంపిణీ చేశారు.

పీసీపల్లి: మండల పరిధిలోని గోపవరపువారిపల్లి పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులు ఆర్ శ్రీనివాసరావు, సంజీవి మాట్లాడారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కాంప్లెక్స్ హెచ్ఎం డీ ఆంజనేయులు, నాగేశ్వరరావు, రాయుడు, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండల కేంద్రంలోని భవిత పాఠశాలలో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. దాతల సహకారంతో వికలాంగుల విద్యార్థులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేయించారు. విద్యార్థులకు బహుమతులు ఎంఈఓ పెద్దిరాజు, ఎస్ రమణయ్య అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎస్.రమణయ్య, భవిత పాఠశాల ఉపాధ్యాయుడు కొత్తపల్లి శ్రీనివాసులు, ఫిజియోథెరపీ వైద్యులు పుల్లయ్య, ఉపాధ్యాయులు విజయలక్ష్మి పాల్గొన్నారు.

కనిగిరి: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సమగ్రశిక్ష, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మానసిక, శారీరక దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఎంఈఓ నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సంజీవ్ మాట్లాడుతూ భవిత కేంద్రంలో స్పీచ్, ఫిజియోథెరపి సేవలందిస్తారన్నారు. స్పెషల్ టీచర్ తిరుపతమ్మ, ఐఈఆర్పీలు సైమన్, గోపాల్ కృష్ణయ్య, మెప్మా సీఎంఎం రఘు, పారా లీగల్ వలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



పీసీపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించాలి



పొన్నలూరులో మాట్లాడుతున్న ఎంఈఓ రవిచంద్రబాబు

పొన్నలూరు: ఈ నెల 7న నిర్వహించనున్న మెగా తల్లిదండ్రుల సమావేశాన్ని ప్రతి పాఠశాల్లో విజయవంతంగా నిర్వహించాలని ఎంఈఓ రవిచంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో నిర్వహించనున్న సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, పూర్వ విద్యార్థులు, దాతలను కూడా భాగస్వాములను చేయాలన్నారు. విద్యార్థుల సమగ్ర ప్రగతి పత్రాలను అందజేయడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కావాల్సిన సూచనలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పామూరులో మోస్తారు వర్షం



పామూరులోని డీవీపాలెం వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షం నీరు



పాతస్టేట్‌బ్యాంక్ రోడ్డులో రోడ్డుపైకి చేరిన వర్షం నీరు

పామూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం, సాయంత్రం మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. స్థానిక సీఎస్‌పురం రోడ్డులోని డీవీపాలెం వద్ద వర్షం నీరు రోడ్డు పైకి చేరింది. అదేవిధంగా పాత స్టేట్ రోడ్డు, కొత్త ఓవర్‌హెడ్ ట్యాంకు వీధి, ఎన్‌జీఓ కాలనీల వద్ద వర్షం నీరు, సైడుకాల్వల్లోని నీరు రోడ్డుపైన ప్రవహించడంతో రోడ్ల దుర్గంధం నెలకొంది. మండలంలో కొన్ని చోట్ల గత వారం క్రితం వేసిన శనగపంట మొక్కదశలో ఉండగా నీరు చేరినట్లు సమాచారం.